జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
మంగళవారం 5 నవంబర్ 2024



## రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

**మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**18వ డివిజన్ లో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 18వ డివిజన్ శ్రీరామ్ నగర్, నెంబర్-10 నందు టి.యు.ఎఫ్. ఐ.డి సి. నిధులు ఒక కోటి 75 లక్షలతో చేపట్టిన సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో ఉండాలని, పద్ధతి ప్రకారం, లైన్, లెవెల్, అందంగా, నీరు ఎక్కడికి వెళ్ళాలో అక్కడికి వెళ్లేలా సరిగ్గా ఉండాలని అన్నారు. రోడ్డు వెడల్పు వర్క్ ఆర్డర్ ప్రకారం చేపట్టాలని, పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడవద్దని అన్నారు. డ్రెయిన్ల పై షాపులు, ఆక్రమణలు చేపట్టవద్దని, ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయని అన్నారు. - మిగతా3లో

## రేషన్ కార్డు లేకపోయినా ఇందిరమ్మ ఇండ్లు



**మొదటి విడతలో ఇచ్చేందుకు నిర్ణయం**

**రెండో విడత నుంచి రేషన్ కార్డు ఉంటేనే అర్హులు**

**పంచాయతీ కార్యదర్శులు స్థానికంగానే నివాసం ఉండాలి**

**పనిలో నిర్లక్ష్యం వహించే వారిపై వేటు వేయండి**

**తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**తిరుమలాయపాలెం మండలంలోని అన్ని గ్రామాల్లో నెలకొన్న తాజా పరిస్థితులపై సమీక్ష**

**పాలేరు నవంబర్ 4 ప్రజా జ్యోతి**

రేషన్ కార్డు లేకపోయినా మొదటి విడతలో పేదోళ్లు, బహు పేదోళ్లు ఇలా కేటగిరిల వారీగా పరిశీలించి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. త్వరలోనే రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలవుతుందని పేర్కొన్నారు. రెండో విడత నుంచి రేషన్ కార్డు ఉంటేనే ఇందిరమ్మ ఇళ్లు పొందేందుకు అర్హులవుతారని స్పష్టం చేశారు. కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తిరుమలాయపాలెం మండలంలోని అన్ని గ్రామాల ముఖ్య నాయకులు, ముఖ్య కార్యకర్తలతో మంత్రి - మిగతా3లో

## అర్హులైన పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ



**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**4 దశలలో 5 లక్షల రూపాయలు లబ్ధిదారులకు అందజేత**

**రాబోయే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించడమే లక్ష్యం**

**ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 59వ డివిజన్ దానవాయిగూడెంలో సి.సి. కాల్వల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

అర్హులైన పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం మంత్రి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 59వ డివిజన్ దానవాయిగూడెంలో పర్యటించి ఎస్.డి.ఆర్.ఎఫ్. నిధులు రూ. 25 లక్షలతో చేపట్టిన సి.సి. కాల్వల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, గడిచిన - మిగతా3లో

## పత్తి కొనుగోలు మర్చిపోయారా?



బొంతు రాంబాబు

మధిర ప్రజా జ్యోతి : రైతు సంఘం జిల్లా కార్యదర్శి. ప్రజా జ్యోతి మధిర వారం రోజుల క్రితం ప్రత్తి కొనుగోళ్ల ప్రారంభం చేసి అట్టహాసంగా పత్రిక ప్రకటనలు ప్రచారం నిర్వహించుకుని నేటి వరకు ఒక్క రైతు నుండి కూడా ప్రత్తి కొనుగోలు చేయకపోవడం ఏమిటని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రతి కొనుగోళ్లకు కావాల్సిన ఏర్పాట్లు కొనుగోలు చేయాల్సిన బయ్యర్లు ఎవరు ఇంతవరకు సిద్ధంగా లేరు అని ఈరోజు మండలంలోని పత్తి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారు నష్టపోయిన రైతుల దిగుబడి తగ్గిపోయింది అరకొర పండిన పంటలను తక్కువ రేట్లకే దళారీలకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది అని అన్నారు. ప్రతి మద్దతు ధర 15 వేల రూపాయలు ఉంటే రైతుకు గిట్టుబాటు అవుతుంది కానీ ప్రభుత్వం 7521/ క్వింటాలకు ప్రకటించింది కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని అన్నారు. ప్రభుత్వం నూతన విధానాలను ప్రకటించి తేమ శాతాన్ని షరతులు విధించి రైతులకు ఇబ్బందులు కలిగించడం సరైనది కాదు అని ప్రకృతి వైపరీత్యం వల్ల నష్టపోయిన నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే కొనుగోళ్లకు కావాల్సిన ఏర్పాట్లను అధికారులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు మందా సైదులు పాపినేని రామ నరసయ్య శీలం నరసింహారావు పడకంటి మురళి తేలపోలు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



మధిర ప్రజా జ్యోతి : మండల పరిధిలోని చిలుకూరు గ్రామంలో సన్న రకం వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. సహకార సంఘం ఆధ్వర్యంలో జరిగే వరి కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ సీఈవో శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్,ఎస్సీ సెల్ అధ్యక్షులు ధారా బాలరాజు,మాజీ సర్పంచులు నిడమానూరు సంధ్య, పులిబండ్ల చిట్టిబాబు,లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు, నిడమానూరు వంశీకృష్ణ, ఏఈఓ సుష్మ, గ్రామ శాఖ అధ్యక్షులు రావిరాల సత్యనారాయణ, రిటైర్డ్ ఉపాధ్యాయులు లక్ష్మణరావు, రైతులు ఇమ్మడి సాంబయ్య, బండారు ఏడుకొండలు, మల్ల శ్రీను, బండారు మల్లికార్జునరావు, జడ రాంబాబు, కుక్కమళ్ళ సునీల్లి తదితరులు పాల్గొన్నారు.

# నేనున్నానని... మీకేం కాదని..!

### సుజాత కుటుంబానికి మంత్రి పొంగులేటి భరోసా

### రూ.లక్ష ఆర్థికసాయం

### భవిష్యత్తులోనూ అండగా ఉంటానని హామీ



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : కాంగ్రెస్ పార్టీని తనను నమ్ముకుని రాజకీయాల్లో చురుగ్గా పనిచేసిన కార్యకర్త చింతల సుజాత కుటుంబానికి మంత్రి పొంగులేటి భరోసా ఇచ్చారు. రూ. లక్షను ఆర్థికసాయంగా అందించారు. భవిష్యత్తులోనూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సుజాత కుటుంబాన్ని ఎంపీ రఘురాం రెడ్డితో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోమవారం పరామర్శించారు. ఆమె పిల్లల భవిష్యత్తు తాము చూసుకుంటామని వారిరువురు హామీ ఇచ్చారు. అనంతరం కార్పొరేటర్ జగన్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.

## మంత్రి తుమ్మలను కలిసిన మసీదు నాయబ్ రసూల్, కమల్ పాషా.

### అండగా ఉంటాను.. ధైర్యంగా ముస్లింలకు సేవలు అందించండి...మంత్రి తుమ్మల.



సత్తుపల్లి నవంబర్4 ప్రజా జ్యోతి. : తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ను గండుగులపల్లి తన స్వగృహాము లో ఇటీవల సత్తుపల్లి జామే మసీదు అధ్యక్షుడి గా ఎన్నికైన షేక్ నాయబ్ రసూల్, సెక్రటరీ కమల్ పాషా లు ఆయనను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన వారికి శాలువా కప్పి అభినందనలు తెలిపారు.జామే మసీదు కమిటీ అధ్యక్షుడిగా భారీ మెజారిటీతో విజయం సాధించినందుకు సంతోషము అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అండగా ఉంటాను, ధైర్యంగా ముస్లింలకు మంచి సేవలు అందించండి,ముస్లిం మైనారిటీ లకు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో వివిధ పథకాల లో సముచిత న్యాయం జరిగేలా చూస్తానని , ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకొస్తే తప్పకుండా పరిష్కారం చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రాండ్ మౌలాలి,అమీర్ జానీ, షేక్ యూసఫ్, మహ్మద్ అఫ్జల్, మహ్మద్ షాకీర్, మహ్మద్ సమీవుద్దీన్, షేక్ వలీ, సయ్యద్ ఖలీల్,షేక్ జియావుల్ హఖ్,ముస్తఫా, షేక్ బుడెన్, ఆదిల్ షరీఫ్,ఆబిద్,సాదిఖ్, ముజమ్మిల్,మాజిద్, షేక్ ఇస్మాయిల్,రఫీ అనస్ ,గంగారం,రామగోవిందాపురం,పాకలగూడెం మసీదులలో ఇమాంలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఇంచార్జి మున్సిపల్ కమిషనర్



ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్ . డా. పి . శ్రీజ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ప్రజావాణి దరఖాస్తులు సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ (ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ ) డా. పి .శ్రీజ తెలిపారు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా నగరపాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ ( ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ ) డాక్టర్ .పి. శ్రీజ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రజావాణి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగినది. ప్రజావాణి కార్యక్రమం కి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా రావాలని ఎవరూ రాకుండా ఉండొద్దని అన్నారు.ఏ ఏ శాఖల నుంచి ప్రజావాణి కి వచ్చారు ఎవరు రాలేదని వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఎక్కువగా వరద ప్రవాహ బాధితులు వస్తున్నందున వారి స్టేటస్ ఏమిటో చూసి వాళ్లకి అర్థమయ్యే విధంగా వివరించాలని అధికారులను ఆదేశించడం జరిగినది

మామిళ్ళగూడెం నుంచి ఒక దరఖాస్తుదారుడు తన ఇంటి వద్ద చెట్టు కూలిపోయే స్థితిలో ఉన్నందున డ్రఫ్ సిబ్బందిని పంపించి తొలగించాలని అడగగా శానిటేషన్ సూపర్వైజర్ గారు వెళ్లి చూసి తదనంతరం డ్రఫ్ సిబ్బందిని తీసుకొని వెళ్లి తొలగించేలా చర్యలు చేపట్టాలని చెప్పారు.

# మండల అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలి

## మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

## పాలేరు అసెంబ్లీ పరిధిలో పూర్తి స్థాయిలో రోడ్డు నిర్మాణ పనుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

## వెటర్నరి డాక్టర్లు ప్రతి గ్రామానికి వెళ్ళి పశు వులకు వైద్యం అందించాలి

## డిసెంబర్ చివరి లోపు రుణమాఫీ పెండింగ్ నిధులు విడుదల

## గ్రామసభల ద్వారా పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక

## తిరుమలాయపాలెం మండల అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : మండలంలో అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.సోమవారం మంత్రి కూసుమంచి లోని తన క్యాంప్ కార్యాలయంలో తిరుమలాయపాలెం మండల అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్షించారు. ఈసందర్భంగా గ్రామాల వారీగా ఉన్న సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనుల వివరాలను ప్రజా ప్రతినిధులు మంత్రి దృష్టికి తీసుకొని వచ్చారు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి అధికారులకు పలు సూచనలు జారీచేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, వరదల వల్ల నష్టపోయిన కాల్వల మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పైనంపల్లి గ్రామంలోని పాఠశాల వద్ద సిసి రోడ్డు మంజూరు చేయాలని కోరగా, జనవరి మాసంలో మంజూరు చేస్తామని మంత్రి అన్నారు. ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖ క్రింద పాలేరు అసెంబ్లీ పరిధిలో సెంటీమీటర్ కూడా వదిలిపెట్టకుండా పూర్తి స్థాయిలో రోడ్డు నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. డబుల్ రోడ్డు నిర్మాణ పనుల సందర్భంగా ఎక్కడైనా ఇళ్లు పోతుంటే ఇందిరమ్మ ఇళ్ల క్రింద మంజూరు చేస్తామని, అవసరమైతే ఇంటి పట్టాలు కూడా మరోచోట అందిస్తామని, రోడ్డు నిర్మాణ పనులకు ప్రజలు సహకరించేలా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.గ్రామాలలో జరిగే అభివృద్ధి పనులకు చెల్లింపులు సైతం మార్చి నాటికి పూర్తి చేస్తామని అన్నారు.పాలేరు అసెంబ్లీలోని నీటి వనరులలో పూర్తి స్థాయిలో చేప పిల్లలను విడుదల కార్యక్రమం వారాంతం నాటికి పూర్తి కావాలని అన్నారు. వెటర్నరి డాక్టర్లు తమ పరిధిలోని గ్రామాలను ప్రతి వారం కనీసం 3 సార్లు పర్యటించాలని అన్నారు. గీత కార్మికులకు అవసరమైన మేర కాటమయ్య రక్షణ కవచ కిట్లను పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. ఎం. వెంకటాయ పాలెంలో రైతులు డిడి లు చెల్లించారని వెంటనే ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. రైతులకు వరద సహాయం అందించేందుకు ఎకరానికి 600 రూపాయల లంచం ఇవ్వాలని కొంత మంది అధికారులు అడిగినట్లు సమాచారం అందిందని, దీనిపై సమగ్రంగా విచారించి నివేదిక సమర్పించాలని మంత్రి ఆర్డీఓను ఆదేశించారు. ఇందులో పాల్గొన్న ప్రతి అధికారిపై చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. డిసెంబర్ చివరి నాటికి రైతు రుణమాఫీ పెండింగ్ నిధులు విడుదల చేయడం జరుగుతుందని, జనవరి నెల నుంచి రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం సరఫరా చేస్తామని అన్నారు. సమగ్ర కుటుంబ సర్వే ద్వారా ఫ్యామిలీ డిజిటల్ కార్డులు జారీ చేస్తామని, దీని ద్వారానే రేషన్, రుణమాఫీ, రైతు భరోసా ఇందిరమ్మ ఇళ్లు వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు ఉంటుందని అన్నారు.ఇందిరమ్మ ఇళ్లను పేదలకు మాత్రమే పంపిణీ చేయాలని, గ్రామసభల ద్వారా పారదర్శకంగా ఇళ్ల కేటాయింపు ఉంటుందని అన్నారు. ఒక అనర్హుడికి ఇచ్చినా ప్రభుత్వ లక్ష్యం నిర్వీర్యం అవుతుందని, ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకోవాలని అన్నారు. 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇళ్ల నిర్మాణం చేయాలని మంత్రి అన్నారు. ప్రభుత్వ స్థలాల్లో కబ్జాలో పేదలు ఉంటే పట్టాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని, సంపన్నులు, రాజకీయ ప్రభావితం చేసే కబ్జా చేసి ఉంటే వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని అన్నారు. తహసీల్దార్లు, ఎంపీడీఓలు ప్రతివారం కనీసం రెండు సార్లు ప్రతి గ్రామానికి వెళ్ళాలని, ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి సూచించారు. అవసరమున్న చోట విద్యుత్ పోల్స్ ఏర్పాటు, ట్రాన్స్ఫార్మర్ లను ఏర్పాటు చేయాలని, లూజ్ వైర్లను సరి చేయాలనీ, గ్రామ కార్యదర్శులు, హెల్త్ సెక్రటరీ లు తాము పనిచేస్తున్న గ్రామంలోనే స్థానికంగా అందుబాటులో ఉండాలని, గ్రామ పంచాయతీ భవనం, అంగన్వాడి భవనాల నిర్మాణానికి గాను చర్యలు తీసుకోవాలని, ఉన్న అంగన్వాడి భవనాల్లో చేయాల్సిన మైనర్ మరమ్మత్తులను వెంటనే చేపట్టాలని, అలాగే గ్రామ పంచాయతీల్లో టాయిలెట్ ల నిర్మాణం చేపట్టాలని, మండలంలోని ప్రతి గ్రామంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత ఏర్పాట్లు చేసి పూర్తి స్థాయిలో త్రాగునీరు అందించాలని, క్రీడా ప్రాంగణాలు పరిశుభ్రంగా, ఉపయోగకరంగా ఉం దేందుకు గాను గ్రామంలోని యువకులతో ఒక కమిటీ ఏర్పాటు చేసి క్రీడా ప్రాంగణాల నిర్వహణ పర్యవేక్షణ పకడ్బందీగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

# సింగరేణి లోసమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే.

కారేపల్లి, నవంబరు04, ప్రజా జ్యోతి: మండల కేంద్రమైన కారేపల్లి లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా సోమవారం ఇంటింటికి స్టికర్ అందించే కార్యక్రమాన్ని సింగరేణి మండల ఎంపీడీవో జి. సురేందర్ పరిశీలించారు. ఎన్యూమరేటర్ జాకీర్ బాబా రైల్వే స్టేషన్ రోడ్ లో శివాలయం కాలనీలో సర్వే నిర్వహిస్తుండగా ఎంపీడీవో ఇంటిని పరిశీలించి సర్వే యొక్క ప్రాముఖ్యతను, ప్రభుత్వ ఉద్దేశాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎస్ నవీన్, సిఆర్పి లు విజయ్, మోతీలాల్, పంచాయతీ సిబ్బంది గౌతమ్ తదితరులు పాల్గొన్నారు



# గురు స్వామిని ఆహ్వానించిన మున్సిపల్ చైర్మన్.... కూసంపూడి.



సత్తుపల్లి నవంబర్4 ప్రజా జ్యోతి. : పట్టణ శివారులో గల శ్రీ హరి హరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయం ఈనెల 20 వ తారీఖున మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తంత్ర మహా పడిపూజ కార్యక్రమానికి,హైదరాబాద్ కు చెందిన బ్రహ్మశ్రీ చంద్రమౌళి వెంకటేష్ శర్మ గురుస్వామిని ఆహ్వానిం చేందుకు సోమవారంవారి స్వగృహానికి వెళ్లి మా పడిపూజకు రావాలని ఆయనను ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 20 తేదీన సాయంత్రం06:30 నిమిషాలకు, మహా పడిపూజ కార్యక్రమం ఏర్పాటు చేయుచున్నామని, ఈ కార్యక్రమానికి స్వాములు,అయ్యప్ప భక్తులు,అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఆయన వెంట గురుస్వామి ద్రోణవరాజు మల్లికార్జున శర్మ,దురిసెట్టి శ్రీనివాసరావు, పార్వతి నేను వేణు, మట్టా శివా తదితరులున్నారు.

# గాదె సత్యంను పరామర్శించిన మంత్రి తుమ్మల.



సత్తుపల్లి నవంబర్4 ప్రజా జ్యోతి. : పట్టణ ప్రముఖుడు, సీనియర్ రాజకీయ నాయకుడు గాదె సత్యం అనారోగ్యంతో బాధపడుతుం డటంతో, విషయం తెలుసుకున్న వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సోమవారం వారి స్వగృహానికి వచ్చి, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని పరామర్శించారు. ఆరోగ్యపట్ల జాగ్రత్త వహించాలని పలు సూచనలు సలహాలను అందించారు. ఆయన వెంట చల్లగుండ్ల నరసింహారావు, చీకటి రంగారావు,నున్న రత్నాకర్,గాదె చెన్నారావులు ఉన్నారు.

# పాటిబండ్ల కుటుంబానికి మాజీ ఎంపీ నామ పరామర్శ



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ఖమ్మం కార్పొరేషన్ బ్యాంక్ కాలనీకి చెందిన ప్రముఖ డాక్టర్ పాటిబండ్ల సుదర్శన్ మాతృమూర్తి పాటిబండ్ల రాణి ప్రమీల ఆదివారం ఉదయం మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వారి నివాసానికి చేరుకుని రాణి ప్రమీల చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకుని, సుదర్శన్, రత్నాకర్ మరియు ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చి, తన సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో వైరా బిఆర్ఎస్ రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు గొడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాద్ రావు, తన్నీరు రవి, పాటిబండ్ల ప్రసాద్ నామ సేవ సమితి పాల్వంచ రాజేష్, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చే కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ.



కారేపల్లి,నవంబరు 04,ప్రజా జ్యోతి: సింగరేణి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులను వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ ఎం.సంపత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే హాజరై చెక్కులను పంపిణీ చేశారు.మండల పరిధిలోనిబాజుమల్లాయిగూడెం,మాదారం,మాణిక్యారం,పేరుపల్లి,రేలకాయలపల్లి తదితర గ్రామాలకు చెందిన ఏడుగురు లబ్ధిదారులకు రూ 7,00, 812ల విలువగల చెక్కులను ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి సామాన్యుడికి న్యాయం చేకూర్చేలా పథకాలను తీసుకువచ్చిందని,త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులకు అందించి నిరుపేదలకు చేదోడువాదుడిగా నిలుస్తుందని అన్నారు.కొత్త రేషన్ కార్డులను సైతం అందజేసే ప్రయత్నంలో ప్రభుత్వం నిమగ్నమై ఉందని ఒక్కొక్క పథకాన్ని ఒక ప్రణాళిక రూపంలో ప్రభుత్వం చేపట్టిందని త్వరలో రైతులకు రైతు భరోసా రూపాయలు వారి బ్యాంకు ఖాతాలు జమవుతుందని అన్నారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో తమ వివరాలను తెలిపి అధికారులకు సహకరించాలని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేందర్, ఎంపీఓ రవీంద్ర ప్రసాద్,కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు,పగడాల మంజుల,అడ్డగోడ ఐలయ్య, హీరాలాల్,తలారి చంద్రప్రకాష్,మేదరి టోనీ, నాగవేణి,తాజుద్దీన్,షఫీ ,తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రకాలకు ధాన్యం కు బోనస్ ఇవ్వాలి.

ప్రజావాణిలో సీపీఐ(ఎం) వినతి.



కారేపల్లి, నవంబర్ 4 ప్రజా జ్యోతి : రైతు పండించిన అన్ని రకాల ధాన్యంకు ప్రభుత్వం రూ.500లు బోనస్ చెల్లించాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేసింది. దీనికి సంబంధించి సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం సింగరేణి మండల రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందజేసారు. ఈసందర్భంగా కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం వడ్లలో కేవలం గింజ పరిమాణం అనుసరించి బోనస్ ఇస్తానని చెప్పటం సరికాదన్నారు. దీంతో రైతుకు బోనస్ అందే అవకాశం లేకుండా పోతుందన్నారు. ప్రభుత్వం సూచించే రకాలకు బహిరంగ మార్కెటులో అధిక ధర అధికంగా ఉందన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే పైకం రైతు ఖాతాలో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. బ్యాంకు ఖాతాలలో జమ అయిన ధాన్యం, పత్తి అమ్మకం పైకాన్ని బ్యాంకర్లు అప్పు లో జమ చేసుకుంటున్నాయని దానిని నియంత్రించాలన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు వజ్జా రామారావు, తలారి దేవప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి పొంగులేటి కి రైతాంగ సమస్యలపై వినతి పత్రం అందజేసిన సిపిఎం, తెలంగాణ రైతు సంఘం నాయకులు.

పాలేరు నవంబర్ 4 ప్రజా జ్యోతి : రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి రైతాంగ సమస్యలను పరిష్కరించాలంటూ సోమవారం సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్(రాజు ) ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తప్పకుండా రైతాంగ సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనతరం సిపిఎం మండల కార్యదర్శి రాజా మాట్లాడుతూ రైతులు పత్తి పంటను మార్కెట్ కు తీసుకెళ్తే. తేమ శాతంతో పత్తి కొనుగోలు లో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తేమ శాతంతో సంబంధం లేకుండా పత్తి కొనుగోలు చేయాలని, అలానే వరి పంటలు కోతలు కోసి కాటాల సిద్ధంగా ఉన్న ప్రభుత్వం ఎక్కడా కూడా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదని,వెంటనే ఏర్పాటు చేసి రైతు ల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు యడవల్లి రమణారెడ్డి, శీలం గురుమూర్తి,తెలంగాణ రైతు



సంఘం మండల కార్యదర్శి బిక్కసాని గంగాధర్ ,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గన్యనాయక్,కర్ణ బాబు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# రైతులను రారాజుగా చేయటమే సీఎం లక్ష్యం...మట్టా,దోమా.



రు..500 బోనస్ ఇచ్చింది ఏకైక కాంగ్రెస్ ప్రభుత్వం.



సత్తుపల్లి నవంబర్4 ప్రజా జ్యోతి. : రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని,మన రాష్ట్రం వ్యవసాయ ఆధారిత ప్రాంతం కాబట్టి,రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు సరైన మద్దతు ధర రాకుంటే, రైతు ఎలా అభివృద్ధి చెందుతాడు,అనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే,రైతు ను రారాజుగా చేసే ఉద్దేశంతో,రైతు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరతో,ప్రభుత్వమే కొనుగోలు చేసి,సన్న రకం ధాన్యానికి ఎలక్షన్లో ఇచ్చిన హామీ ప్రకారం రూ 500 రూపాయల బోనస్ ను రైతుకే అందిస్తున్నది. సోమవారం వేంసూర్ మండలంలో రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు లు కలిసి మండలంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు రామన్నపాలెం,అడసర్ల పాడు,కుంచపర్తి,చిన్న మల్లెల ,జయలక్ష్మి పురం, కేజీ మల్లెలా లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ఉన్నదని,రైతు అభివృద్ధి చెందటమే కాంగ్రెస్ లక్ష్యమని, కాంగ్రెస్ పాలనలోని రైతు అభివృద్ధి పథం లో వుంచాలని సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, భట్టి విక్రమార్కులు,ఎంఎల్ఏ మట్టా రాగమయి నిత్యం ప్రజలతో ఉంటూ ప్రజలు అభివృద్ధి కోసం పాటుపడుతున్నారని అన్నారు. రైతులు పండించిన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేసి, వారి ఖాతాలోనే నగదు జమ చేస్తుందని, దళారులను నమ్మి మోసపోవద్దు అనే ఉద్దేశం తో ధాన్యంకొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని, అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గొర్ల వెంకటప్పారెడ్డి,మండల పార్టీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,డైరెక్టర్లు,రైతులు పాల్గొన్నారు.

# చిన్నారుల చదువుకయ్యే ఖర్చులు సేవాసమితి భరిస్తాది..



వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ..



తల్లాడ, నవంబర్ 4 (ప్రజా జ్యోతి న్యూస్): ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన నల్లగట్ల జయరాజు కుటుంబానికి అండగా ఉంటానని బహుజన సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ అన్నారు. సోమవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి చిన్నారులకు ఆర్థిక సాయం, దుప్పట్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ చిన్నారులకు చదువు నిమిత్తం అయ్యే ఖర్చులను తమ సేవా సమితి భరిస్తుందని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రతి నెల నిత్యవసర సరుకులను అందిస్తామని పేర్కొన్నారు. ఏ అవసరం వచ్చినా తన సహకారం ఉంటుందని అన్నారు. చిన్న వయసులోనే కుటుంబ పెద్ద మరణించడం బాధాకరమని, ఇటువంటి చిన్నారులను సేవా సంస్థలు ఆదుకునేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పగడాల లచ్చిరెడ్డి, బహుజన సేవాసమితి సభ్యులు బోనాసి శ్రీనివాసరావు, రామారావు, మహిళలు

# మండల అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలి.

రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

పాలేరు అసెంబ్లీ పరిధిలో పూర్తి స్థాయిలో రోడ్డు నిర్మాణ పనుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

వెటర్నరి డాక్టర్లు ప్రతి గ్రామానికి వెళ్ళి పశువులకు వైద్యం అందించాలి

డిసెంబర్ చివరి లోపు రుణమాఫీ పెండింగ్ నిధులు విడుదల

గ్రామసభల ద్వారా పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక

తిరుమలాయపాలెం మండల అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి



తిరుమలాయపాలెం, నవంబర్ 4, ప్రజా జ్యోతి : మండలంలో అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం మంత్రి కూసుమంచి లోని తన క్యాంప్ కార్యాలయంలో తిరుమలాయపాలెం మండల అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్షించారు. ఈసందర్భంగా గ్రామాల వారీగా ఉన్న సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనుల వివరాలను ప్రజా ప్రతినిధులు మంత్రి దృష్టికి తీసుకొని వచ్చారు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి అధికారులకు పలు సూచనలు జారీచేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, వరదల వల్ల నష్టపోయిన కాల్వల మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పైనంపల్లి గ్రామంలోని పాఠశాల వద్ద సిసి రోడ్డు మంజూరు చేయాలని కోరగా, జనవరి మాసంలో మంజూరు చేస్తామని మంత్రి అన్నారు. ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖ క్రింద పాలేరు అసెంబ్లీ పరిధిలో సెంటీమీటర్ కూడా వదిలిపెట్టకుండా పూర్తి స్థాయిలో రోడ్డు నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. డబుల్ రోడ్డు నిర్మాణ పనుల సందర్భంగా ఎక్కడైనా ఇళ్లు పోతుంటే ఇందిరమ్మ ఇళ్ల క్రింద మంజూరు చేస్తామని, అవసరమైతే ఇంటి పట్టాలు కూడా మరోచోట అందిస్తామని, రోడ్డు నిర్మాణ పనులకు ప్రజలు సహకరించేలా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.గ్రామాలలో జరిగే అభివృద్ధి పనులకు చెల్లింపులు సైతం మార్చి నాటికి పూర్తి చేస్తామని అన్నారు.పాలేరు అసెంబ్లీలోని నీటి వనరులలో పూర్తి స్థాయిలో చేప పిల్లలను విడుదల కార్యక్రమం వారాంతం నాటికి పూర్తి కావాలని అన్నారు. వెటర్నరి డాక్టర్లు తమ పరిధిలోని గ్రామాలను ప్రతి వారం కనీసం 3 సార్లు పర్యటించాలని అన్నారు. గీత కార్మికులకు అవసరమైన మేర కాటమయ్య రక్షణ కవచ కిట్లను పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. ఎం. వెంకటాయ పాలెంలో రైతులు డిడి లు చెల్లించారని వెంటనే ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయాలని అన్నారు.రైతులకు వరద సహాయం అందించేందుకు ఎకరానికి 600 రూపాయల లంచం ఇవ్వాలని కొంత మంది అధికారులు అడిగిన్నట్లు సమాచారం అందిందని, దీనిపై సమగ్రంగా విచారించి నివేదిక సమర్పించాలని మంత్రి ఆర్డీఓను ఆదేశించారు. ఇందులో పాల్గొన్న ప్రతి అధికారిపై చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. డిసెంబర్ చివరి నాటికి రైతు రుణమాఫీ పెండింగ్ నిధులు విడుదల చేయడం జరుగుతుందని, జనవరి నెల నుంచి రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం సరఫరా చేస్తామని అన్నారు. సమగ్ర కుటుంబ సర్వే ద్వారా ఫ్యామిలీ డిజిటల్ కార్డులు జారీ చేస్తామని, దీని ద్వారానే రేషన్, రుణమాఫీ, రైతు భరోసా ఇందిరమ్మ ఇళ్లు వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు ఉంటుందని అన్నారు.ఇందిరమ్మ ఇళ్లను పేదలకు మాత్రమే పంపిణీ చేయాలని, గ్రామసభల ద్వారా పారదర్శకంగా ఇళ్ల కేటాయింపు ఉంటుందని అన్నారు. ఒక అనర్హుడికి ఇచ్చినా ప్రభుత్వ లక్ష్యం నిర్వీర్యం అవుతుందని, ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకోవాలని అన్నారు. 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇళ్ల నిర్మాణం చేయాలని మంత్రి అన్నారు. ప్రభుత్వ స్థలాల్లో కబ్జాలో పేదలు ఉంటే పట్టాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని, సంపన్నులు, రాజకీయ ప్రభావితం చేసే వారు కబ్జా చేసి ఉంటే వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని అన్నారు.తహసీల్దార్లు, ఎంపీడీఓలు ప్రతివారం కనీసం రెండు సార్లు ప్రతి గ్రామానికి వెళ్ళాలని, ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి సూచించారు. అవసరమున్న చోట విద్యుత్ పోల్స్ ఏర్పాటు, ట్రాన్స్ఫార్మర్ లను ఏర్పాటు చేయాలని, లూజ్ వైర్లను సరి చేయాలనీ, గ్రామ కార్యదర్శులు, హెల్త్ సెక్రటరీ లు తాము పనిచేస్తున్న గ్రామంలోనే స్థానికంగా అందుబాటులో ఉండాలని, గ్రామ పంచాయతీ భవనం, అంగన్వాడి భవనాల నిర్మాణానికి గాను చర్యలు తీసుకోవాలని, ఉన్న అంగన్వాడి భవనాల్లో చేయాల్సిన మైనర్ మరమ్మత్తులను వెంటనే చేపట్టాలని, అలాగే గ్రామ పంచాయతీల్లో టాయిలెట్ ల నిర్మాణం చేపట్టాలని, మండలంలోని ప్రతి గ్రామంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత ఏర్పాట్లు చేసి పూర్తి స్థాయిలో త్రాగునీరు అందించాలని, క్రీడా ప్రాంగణాలు పరిశుభ్రంగా, ఉపయోగకరంగా ఉండేందుకు గాను గ్రామంలోని యువకులతో ఒక కమిటీ ఏర్పాటు చేసి క్రీడా ప్రాంగణాల నిర్వహణ పర్యవేక్షణ పకడ్బందీగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, తిరుమలాయపాలెం తహసీల్దార్ పీవీ రామకృష్ణ, ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, ఎంపీ ఓ సూర్యనారాయణ, ఏపీఎం అలివేలుమంగ, ఎం ఈ ఓ శ్రీనివాసరావు, పొంగులేటి క్యాంపు ఇన్చార్జి తంబూరి దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి, చావా శివరామకృష్ణ, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాధ బాబు, వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, కొప్పుల అశోక్, బెల్లం శ్రీనివాస్, బోడ మంగీలాల్, గంద్ర గోపాలరావు, మిరియాల విక్రమ్ రెడ్డి, వెన్నం సుధాకర్ రెడ్డి, కమటం లక్ష్మణ్, ఉన్నం రాజశేఖర్, పత్తి నాగేశ్వరరావు, తాటికొండ కిరణ్, పోట్ల కిరణ్, బుద్ధ కనక య్య, కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, మోరపాక నాగయ్య, ఎస్.కె మన్సూర్, తవడ బోయిన కృష్ణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లంజ పల్లి శ్రీనివాస్, ఉప్పునూతల నాగేశ్వరరావు, హలవత్ శ్రీనివాస్, దొడ్డ గురవయ్య, చామకూరి శ్రీనివాస్, దూదిమెట్ల వెంకట్ , చిప్పరపల్లి రమేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

# H-82 ఆధ్వర్యంలో పొంగులేటికి ఆర్టిజన్ల వినతి.

కల్లూరు నవంబర్ 04(ప్రజా జ్యోతి):తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ H-82 TG జెన్కో కేటీపీఎస్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని సోమవారం కల్లూరులో కలసిన ఆర్టిజన్లు వినతి పత్రం అందజేశారు.ఏపీఎస్ఈబీ సర్వీస్ రూల్స్ వర్తింపజేసి కన్వర్షన్ చేయాలని,ఆర్టిజన్ కార్మికులందరికీ క్వార్టర్ సదుపాయం కల్పించాలని, మెడికల్ సౌకర్యంతో పాటు,సెలవులు మంజూరు చేయాలనే పలు సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చారు.దీనిపై స్పందించిన మంత్రి సీఎండీతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ



ఇచ్చినట్లు ఆర్టిజన్లు తెలిపారు.వినతి పత్రం అందజేసిన వారిలో H-82 సంఘం నాయకులు ఆవుల కృష్ణారెడ్డి,వెంపాటి అనిల్ కుమార్,మహేశ్వరం శ్రీనివాసులు, పోల్కంపల్లి సాంబశివరావు తదితరులు ఉన్నారు.

## టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించిన:డాక్టర్ వాసిరెడ్డి రామనాథం




ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : సోమవారం తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమం 2024 - 2026 ను ఖమ్మం పార్లమెంట్ కమిటీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ప్రతి కుటుంబానికి ఇన్సూరెన్స్ రూపంలో గతంలో ఉన్న రెండు లక్షల నుంచి ఐదు లక్షల వరకు పెంపు జరిగిందని అన్నారు, కార్యకర్త మరణిస్తే మట్టి ఖర్చులు గా తక్షణసాయంగా పదివేల రూపాయలను ప్రకటించారు అని అన్నారు, ఈ సభ్యత్వ నమోదు విధానం అంతా ఆన్ లైన్ రూపంలో జరుగుతుంది ప్రతి ఒక్క కార్యకర్త తన సెల్ ఫోన్ ద్వారానే వంద రూపాయలు చెల్లించి సభ్యత్వం కార్డు డౌన్లోడ్ చేసుకోవచ్చని అన్నారు, సభ్యత్వ నమోదు చేసే క్రమంలో సలహాలు సూచనల కోసం దగ్గరలోని టిడిపి కార్యాలయాన్ని సంప్రదించాలని అర్థం కాకపోతే ఒక పాస్ ఫోటో మరియు ఓటర్ ఐడి లేదా పాత సభ్యత్వం కార్డు తీసుకొని కార్యాలయానికి రావాలని కోరారు, జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ నాయకులు విభేదాలు పక్కన పెట్టి తమ వంతు బాధ్యతగా తమ తమ గ్రామాలలో అధిక సంఖ్యలో నమోదు కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు, ఈ కార్యక్రమంలో కనగాల సాంబశివరావు, కొండబాల కర్ణాకర్, కేతినేని హరీష్, మల్లాది హనుమంతరావు, ఆరెం వరలక్ష్మి, రాజరాజేశ్వరి, మందపల్లి రజిని, మల్లంపాటి అప్పారావు, చావా రామారావు, చేకూరి శేఖర్ బాబు, దోమందుల సామిల్, కాట్రం స్వామి,తేళ్ళ చెన్నయ్య, తాత సుధాకర్, నల్లమాస మల్లయ్య, రావుట్ల సత్యనారాయణ, మండల అధ్యక్షులు కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు,

## వికలాంగుల సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యం

### ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్.



కల్లూరు నవంబర్ 04(ప్రజా జ్యోతి): వికలాంగుల సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాగమయి దయానంద అన్నారు.కల్లూరు మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామంలో వికలాంగుల మహిళా స్త్రీ శిశు,వయోవృద్ధుల సంక్షేమ శాఖ వికలాంగులను ప్రోత్సహించేందుకు నాన్ బ్యాంకింగ్ స్కీం లో కల్లూరు పట్టణానికి చెందిన వికలాంగురాలు మహమ్మద్ సుల్తానాకు 50 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే మట్టా రాగమయి చేతుల మీదుగా అందజేశారు.అనంతరం ఐసిడిఎస్ సిడిపిఓ నిర్మలా జ్యోతి మాట్లాడుతూ ప్రతి మండలం నుంచి మండల పరిషత్ కార్యాలయము ఎంపిక చేసిన వికలాంగురాలుకు మహిళా శిశు, వికలాంగుల,వయోవృద్ధుల సంక్షేమ శాఖ నుంచి వ్యాపారం నిర్వహించుకునేందుకు 50 వేల రూపాయలను ఇస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజేంద్ర గౌడ్ ఎమ్మార్వో సాంబశివుడు ఎండిఓ చంద్రశేఖర్ కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సంధ్యారాణి,సుజాత అంగన్వాడి టీచర్లు,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బంది పెట్టొద్దు.






## రైతులు నేరుగా సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి.

### అందుబాటులోకి ప్రత్యేక యాప్.

### ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, కనకయ్య.

కారేపల్లి, నవంబర్ 4,ప్రజా జ్యోతి: పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర లభ్యమయ్యేలా సంబంధిత సిబ్బంది చూడాలని వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య లు అన్నారు. సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి సమీపంలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ పరిధిలో గల శ్రీ లక్ష్మీ ప్రియ కోటెక్స్ జిన్నింగ్ మిల్ నందు సోమవారం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ను ఇరువురి ఎమ్మెల్యేలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్ కోరం కనకయ్యలు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్దకు పత్తిని తీసుకువచ్చే రైతులను గంటల తరబడి వేచి చూడాల్సిన అవసరం లేకుండా తక్షణమే కాటా పెట్టి పంపాల్సిందిగా కోరారు. అధిక తేమ పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవని అన్నారు. ప్రస్తుతం రైతులు అధిక వర్షాల వల్ల నష్టపోయి రైతులను ఆదుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందంజలో ఉండాలని, తేమ శాతాన్ని పరిశీలించి రైతుకు నష్టం లేకుండా కొనుగోలు చేయాలని, ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రూ500లు బొనస్ ఇస్తుంది. ఈ బోనస్ వలన రైతులకు కొంత ఊరట కలుగుతుంది,పత్తి అమ్మిన రైతులఎకౌంట్లో డబ్బులు వెంటనే జమ చేయాలి ఎలాంటి లేటు లేకుండా చూడాలని సి సి ఐ వారికి పలు సూచనలు చేశారు. ఈ విషయాలపై మార్కెట్ కమిటీ కార్యదర్శి నరేష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల కనుగునంగా పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక యాప్ ను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చింది అన్నారు. అదేవిధంగా మిల్లులో కొనుగోలుకు సంబంధించి సమాచారం తెలుసుకొని కేంద్రాలకు పత్తిని తీసుకురావచ్చని తెలిపారు.. రైతులు ఎక్కడా ఇబ్బంది పడకుండా వ్యవసాయ మార్కెట్ తరఫున పర్యవేక్షణ చేస్తామన్నారు. రైతుల సమస్యలు పరిగణలోకి తీసుకొని ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంటుందని, మా వరకు సమస్యను తీసుకురావద్దని ఎమ్మెల్యేలు సూచించారు. ఈకార్యక్రమంలో, ఎంపీడీవో జి. సురేందర్, తహసీల్దార్ఎస్. సంపత్ కుమార్, ఏవో అశోకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్, రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, ఇమ్మడి తిరుపతిరావు, మాజీ ఎంపీపీ బానోతు దేవుల నాయక్, అడ్డగోడ ఐలయ్య, బానోత్ రామ్మూర్తి నాయక్, పెద్ద బోయిన ఉమా శంకర్, సురేందర్ మునియార్, సొసైటీ డైరక్టర్లు బానోత్ హీరాలాల్, మర్సకట్ల రోషయ్య, మేదరి వీరప్రతాఫ్, మల్లెల నాగేశ్వరరావు, ధారావత్ వినోద్ నాయక్, గుగులోత్ భీముడు, , దారావత్ భద్రునాయక్, సొందు, బోడా సెట్రాం, ఎండీ.యాకూబ్, వాంకుడోత్ గోపాల్, అనీఫ్, షఫీ, తాజుద్దీన్, మేదరి రాజా , గుగ్లోత్ నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

---

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలి







## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులకు ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్, పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. నేలకొండపల్లి మండలం మంగ్రాజుపల్లి గ్రామానికి చెందిన కొమ్మరాజు ప్రేమలత, తాను మానసిక వికలాంగురాలినని, తల్లిదండ్రులు చనిపోయారని, చాలా బీదరికంలో ఉన్నట్లు, డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరుకు కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసీల్దార్ నేలకొండపల్లికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వైరా మండలం మాటూరిపేట గ్రామానికి చెందిన పానేం స్పందన, తాను బి.టెక్ చేసి, ఇంటి వద్ద ఖాళీగా ఉన్నట్లు, సత్తుపల్లి మైనారిటీ కళాశాల, హాస్టల్ నందు అవుట్ సోర్సింగ్ జాబ్స్ ఉన్నాయని నోటిఫికేషన్ వచ్చినట్లు, అందులో డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్ట్ ఇప్పించగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా మైనారిటీ అభివృద్ధి అధికారికి రాస్తూ పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామానికి చెందిన వెంకట సత్యనారాయణ, ఎన్ హెచ్-365 విస్తరణలో తనకు చెందిన సర్వే నెం. 571లో గల ఇంటి నెం. 5-12/1 కోల్పోయినట్లు, సగం మాత్రమే నష్టపరిహారం ఇచ్చారని, పరిశీలించి, మిగతా సగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డీవో కు రాస్తూ పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తల్లాడ మండలం, తల్లాడ గ్రామానికి చెందిన ఎస్. రమ్యశ్రీ, తనకు వికలాంగుల పింఛన్ మంజూరు కోరుతూ దరఖాస్తు చేసుకోగా, చేయూత డిపిఎం కు రాస్తూ పరిశీలించి, తగుచర్యలకై కలెక్టర్ సూచించారు. కూసుమంచి మండలం బోటిమీది తాండ గ్రామానికి చెందిన డి. రాజేశ్వరి, తనకు డిగ్రీ బిఎస్సి నర్సింగ్ సీటు ఇప్పించుటకు కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కల్లూరు మండలం రెవెన్యూ పంచాయితీ సంగారెడ్డి చెరువు ఆయకట్టు లో 1.08 ఎకరాల భూమిలో 0.5 ఎకరాల భూమిని ఇతరులు ఆక్రమించుకున్నట్లు, విచారించి తగుచర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కల్లూరు తహసీల్దార్ కు రాస్తు చట్టప్రకారం తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు. అనంతరం అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల పరిధిలో చేపడుతున్న ప్రజావాణి కార్యక్రమంలో మండల, గ్రామ పరిధి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా జిల్లా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతి శుక్రవారం ప్రజావాణి దరఖాస్తుల పెండింగ్ పై సమీక్ష చేయాలని ఆయన అన్నారు. వచ్చే శు క్రవారం కలెక్టరేట్ లో మహిళా ఉద్యోగినులకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం, అందరూ ఉద్యోగులకు ఎథిక్స్ పై అవగాహన కల్పించి, ప్రజలతో అధికారులు, సిబ్బంది ప్రవర్తన పై అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం రాజేశ్వరి, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పక్కా ప్రణాళికతో ఇంటింటి సర్వే

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### ఇంటింటి సర్వేలో ఏ దశలోనూ పొరపాట్లకు తావివ్వవద్దు.. జిల్లా కలెక్టర్

### ఇంటింటి సర్వే నిర్వహణపై అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాల సేకరణకై ప్రభుత్వం ఈ నెల 6 వ తేదీ నుండి ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను జిల్లాలో పక్కాప్రణాళికతో, ఏ దశలోనూ పొరపాట్లకు తావివ్వకుండా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో సుమారు 633304 కుటుంబాలున్నట్లు అంచనా ఉందన్నారు. ప్రతి ఇంటి సర్వేకు పటిష్ట ప్రణాళిక చేశామన్నారు. 3654 ఇబి లుగా చేపట్టి, 3719 ఎన్యుమరేటర్లను, 314 మంది సూపర్వైజర్ల, 5 గురు నియోజకవర్గ అధికారులను నియమించినట్లు ఆయన తెలిపారు. వివిధ శాఖల నుండి గెజిటెడ్ అధికారులను సూపర్వైజర్లుగా, వివిధ శాఖల సిబ్బందిని ఎన్యుమరేటర్లలుగా నియమించామన్నారు. ఖమ్మం కు డిప్యూటీ సిఇఓ నాగలక్ష్మి, పాలేరుకు అదనపు డిఆర్డీవో నూరోద్దీన్, వైరా కు డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, సత్తుపల్లి కి కల్లూరు ఆర్డీవో రాజేందర్, మధిర నియోజకవర్గ బాధ్యులుగా ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు లను నియయించినట్లు ఆయన అన్నారు.ఒక ఎన్యుమరేషన్ బ్లాక్ కి ఒక సర్వేయర్ ఉండాలన్నారు. సర్వేలో 75 పప్రశ్నలు ఉన్నట్లు, ఒక ఇంటి సర్వేకు 30 నిమిషాల సమయం, రోజుకు ఒక సర్వేయర్ 10 ఇండ్ల సర్వే చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. ఈ నెల 6,7,8 తేదీల్లో ఇండ్ల లిస్టింగ్ పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ఒక్కో సర్వేయర్ కు 150 ఇండ్లు కేటాయించామన్నారు. రోజువారి లక్ష్యం పెట్టుకొని, 15 రోజుల్లో సర్వే ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. డాటా ఎంట్రీ ఆపరేటర్లను సిద్ధంగా ఉంచాలని, మండల స్టాటిస్టిక్ అధికారులు పర్యవేక్షణ చేస్తారని కలెక్టర్ తెలిపారు. ఏ దశలో పొరపాట్లకు తావివ్వకుండా అధికారులు ఎప్పటికప్పుడు సూపర్ చెక్ చేపడుతూ, పర్యవేక్షణ చేస్తూ, వారికి కేటాయించిన విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి రాజేశ్వరి, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



### త్వరలోనే అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు

### ఎమ్మెల్యే రాగమయి





కల్లూరు నవంబర్ 04(ప్రజా జ్యోతి): రైతులకు అండగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని,రైతులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని,అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు.కల్లూరు మండలం చెన్నూరు సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఎమ్మెల్యే రాగమయి ,ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ దేవి కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సొసైటీ డైరెక్టర్ లింగనబోయిన పుల్లారావు అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో లేనివిధంగా రైతులకు బోనస్ ఇచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సహకారంతో రైతులకు సంక్షేమ పథకాలు, రుణమాఫీ అమలు,సన్న రకం వరి క్వింటాకు 500 రూపాయలు బోనస్ ను రైతులకు అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్.రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్ర%శీ%లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతులకు సంక్షేమ పథకాలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరలో చేపట్టటం జరుగుతుందని తెలియజేశారు.రైతులు దళారులను నమ్మి,ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని వారి చేతిలో పెట్టి మోసపోకుండా, ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని,ఎట్టి పరిస్థితుల్లోనూ మోసపోవద్దని అన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రైతులు అభివృద్ధి చెందాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వే సామాజిక,ఆర్థిక,రాజకీయ కార్యక్రమాన్ని ఆర్డిఓ తో కలిసి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజేంద్ర గౌడ్,కల్లూరు మండల స్పెషలాఫీసర్ సునీత,ఎమ్మార్వో సాంబశివుడు,ఎంపీడీవో చంద్రశేఖర్,సొసైటీ సీఈవో మురళి,ఏవో ఎం రూప,సిడిపిఓ నిర్మల జ్యోతి,సూపర్వైజర్ సుజాత,బాగం ప్రభాకర్ చౌదరి, కుక్కా వేలాద్రి,ఎల్ పుల్లారావు,ఆళ్లకుంట నరసింహారావు,పరగడుపు బాబురావు,ఇనపనూరి ముత్తయ్య, గంధం చిరంజీవి,మాజీ వార్డు మెంబర్ కంభంపాటి పుల్లాచారి, ఎం విజయ రావు,వీరభద్రం,పైళ్ళ నాగేశ్వరరావు,గోసు అంజారావు, కోల సత్యం,బైర్ల కాంతారావు,శివ నాయక్,నల్లగట్ల కిషోర్,పుల్లయ్య, భారతీ రాజా,సీతారాములు, అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్తలు,మండల,గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ తవ్వకాలు జరుపుతున్న.. జెసిబి సీజ్



### ప్రజా జ్యోతి న్యూస్ తో స్పందించిన అధికారులు

### ట్రాక్టర్లపై చర్యలు తీసుకోని మైనింగ్ అధికారులు.

### చర్చనీయాంశంగ మైనింగ్ అధికారుల తీరు.

తిరుమలాయపాలెం నవంబర్ 4 ప్రజా జ్యోతి : మట్టి అక్రమ తవ్వకాలు, రవాణాపై ప్రజా జ్యోతి న్యూస్ లో ప్రచురితమైన కథనంతో అధికార యంత్రాంగం కదిలింది. మంగళవారం మైనింగ్ గనులు, భూగర్భ శాఖ అధికారి ఏడి సాయినాథ్ ఆదేశాల మేరకు మైనింగ్ టెక్నికల్ అసిస్టెంట్ మహమ్మదాపురం గ్రామ రెవెన్యూలో మట్టి అక్రమ త్రవ్వకాలపై సంబంధింత అధికారులు చర్యలు నిర్వహించారు. త్రవ్వకాలలో జె సి బి తో పాటు ట్రాక్టర్లను గుర్తించారు. వెంటనే జెసిబి సీజ్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. కానీ జెసిబి తో పాటు ఉన్న ట్రాక్టర్లను వదిలేయడం ఏంటని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. జెసిబి పై కేసు నమోదు చేసి సంబంధిత వ్యక్తులపై తగిన చర్యలు చేపట్టే విధంగా పోలీసు వారికి చెప్పినట్లు వారు తెలియజేశారు. ప్రభుత్వ భూమిలో గాని, సొంత భూమిలో కానీ మట్టిని తరలించినట్లయితే మైనింగ్ అధికారుల పరిమిషన్ తీసుకోవాలని లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారన్నారు.

భూమి నాదంటూ..రైతు కటకం శ్రీనివాసులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు. అక్రమంగా రైస్ మిల్లు కు తరలిస్తున్న మట్టి నా సొంత భూమిలోదని అంటూ రైస్ మిల్లు వ్యాపారిపై అతని సోదరుడు కటకం శ్రీనివాసులు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదుచేసాడు. సర్వే నెంబర్ లు 146,147,156,157,లలో అతనికి వారసత్వంగా వచ్చిన టువంటి భూమి ఉన్నదని ఇప్పటివరకు కూడా క్రయవిక్రయాలు జరపలేదని ప్రస్తుతం కోర్టులో కేసు నెంబర్ ఓస్. నెంబర్ 691/ 2022 సదర్ కోర్టులో పెండింగ్లో ఉన్నదని ఆయన పేర్కొన్నారు.

# సాలి కుటుంబానికి మట్టా పరామర్శ.



సత్తుపల్లి నవంబర్4 ప్రజా జ్యోతి. : మండల పరిధిలోని రేజర్ల గ్రామంలో గల సాలి వెంకటరావు జగన్నాధ రావు ఇటీవల మృతిచెందగా, సోమవారం ఆయన దిశ దిన కర్మ కావడంతో, సత్తుపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై,ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. మృతి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు ఓదార్పు,ధైర్యాన్ని ఇచ్చారు. ఆయన వెంట భీమిరెడ్డి సుబ్బారెడ్డి, జక్కుల ప్రభాకర్, సాలి బ్రదర్స్, వాసుదేవరావు,రాఘవరావు రాజు, పాపారావు,బాలకృష్ణ, ఆనందపాల్,మణిరత్న, సుందర్ రావు,పాల్ జోషి లతోపాటు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు పకడ్బందీగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
## రైతులకు ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి
## రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో గట్టి నిఘా పెట్టాలి.. జిల్లా కలెక్టర్
## ధాన్య కొనుగోళ్లపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, ఏ దశలోనూ రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో ధాన్య కొనుగోలుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు ధాన్య కేంద్రాలకు ధాన్యం రావడం మొదలైందని, అధికారులు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అన్నారు. ఎక్కడా లేని విధంగా సన్న రకాల ప్రోత్సాహానికి రూ. 500 బోనస్ ప్రభుత్వం ఇస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర సరిహద్దుల్లో 14 చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు, ప్రక్క రాష్ట్రాల నుండి ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా నిఘా పెట్టాలన్నారు. అధికారులు కేంద్రాల తనిఖీలు చేస్తూ ఉండాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారి రిజిష్టర్ తనిఖీలు చేయాలని, రైతు స్థానికులా అన్నది చూడాలని ఆయన అన్నారు. టార్పాలిన్లు వచ్చాయా, సరిపోను ఉన్నాయా అన్నది చూడాలన్నారు. ఎంతమంది రైతులు ఆ కేంద్రానికి ట్యాగ్ చేసింది చూసి, ఆ సంఖ్యకు 10 శాతం టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో 1077 టోల్ ఫ్రీ నెంబర్ ప్రదర్శించాలని, కొనుగోలు సమస్యలు, ఫిర్యాదులకు ఈ నెంబర్ కి కాల్ చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని, ఈ దిశగా విస్తృత ప్రచారం చేయాలని కలెక్టర్ అన్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం 24 గంటల్లోగా రవాణా అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఎక్కడ రవాణా లో ఇబ్బంది ఎదురైనా వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకొని, రవాణా కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం ధాన్య సేకరణ ను ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, అధికారులు ఏ దశలోనూ అలక్ష్యం వహించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సేకరణ సవ్యంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిఆర్వో రాజేశ్వరి, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ పి డీ ఏ ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఐడి కార్డులను పంపిణీ చేసిన దయాకర్ రెడ్డి.






ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : ఖమ్మం నగరంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో గురువారం సేఫ్టీ ప్రొటెక్షన్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐడి కార్డు ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి చేతుల మీదుగా డ్రైవర్లకు ఐడి కార్డు లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా డ్రైవర్లను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ డ్రైవర్లకు గుర్తింపు కార్డు తో పాటుగా లైసెన్స్,జీవిత భీమా ఎంతో అవసరమని చెప్పారు.డ్రైవర్లకు వైద్యం నిమిత్తం ఖమ్మంలోని కిమ్స్ హాస్పిటల్ లో తగ్గింపుతో డ్రైవర్లకు వైద్య సేవలు అందించేందుకు హెల్త్ కార్డు లు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు.కారు డ్రైవర్లకు అడ్డా ఏర్పాటుకు కృషి చేయాలని అసోసియేషన్ తరపున కోరారు.వాహనాల ట్యాక్స్ మినహాయింపు మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషిచేస్తానని దయాకర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ పి డీఏ ఫౌండర్స్ పి.నాగేశ్వరరావు, కె.బాబు,పి. కిషన్ రావు,జి.శరత్,షేక్.నాగుల్ మీరా,కె.ఉపేంద్ర ,ఎం.డి.నవీద్ ఖాన్,షేక్.యూసుబ్ మియా,పి.అశోక్ కుమార్,ఎన్.విజయ్,జె.కార్తీక్, తదితరులు పాల్గొన్నారు

# ఇటు సీసీఐ ప్రారంభం, అటు ప్రైవేట్ వ్యక్తులు కొనుగోలు.



కారేపల్లి, నవంబర్04,ప్రజా జ్యోతి: సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి గ్రామ సమీపంలో గల శ్రీ లక్ష్మీ ప్రియ కోటెక్స్ జిన్నింగ్ మిల్లు యందు సోమవారం ఇద్దరు ఎమ్మెల్యేలు సీసీఐ ద్వారా ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అయితే కొందరు రైతులు వాహనాల ద్వారా పత్తిని విక్రయించేందుకు తీసుకొచ్చారు. అయితే నిబంధనలకు అనుగుణంగా ఒక రైతుకు సంబంధించి పత్తి సీసీఐ అధికారులు కొనుగోలు చేశారు. కాగా మిగతా రైతులకు సంబంధించి పత్తిలో తేమశాతం అధికంగా ఉందని తెలిపి కొనేందుకు నిరాకరించారు. ఈ క్రమంలో రైతులు సంబంధిత అధికారులను నిలదీశారు, ప్రైవేటు బయ్యరులకు సంబంధించి కొందరు దళారులు మిల్లు ఎదురుగా నిలిచిన వాహనాలను ప్రభుత్వ మద్దతు ధరకు తక్కువగా కొనుగోలు చేయడం ఆరంభించారు. ఇదేమిటని సంబంధిత వ్యక్తిని ప్రశ్నించగా మిల్లుకు సంబంధించి యజమాని పర్యవేక్షణలో కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. ఉదయం నుండి ఎంతో ఆశగా ఎదురుచూసిన రైతులు గత్యంతరం లేక తప్పని పరిస్థితుల్లో సంబంధిత దళారి బయ్యర్లకే తమ పత్తిని విక్రయించేందుకు సంసిద్ధమయ్యారు. వాస్తవానికి వాతావరణ ప్రతికూల పరిస్థితుల ప్రభావం చే రైతులు తీసిన పత్తి యందు తేమ శాతం కొంత ఉండవచ్చు అయితే ప్రభుత్వం మద్దతు ధర 7వేలకు పైగా ఉండడంతో దళారులకు ఎందుకు విక్రయించాలని ఆశతో కొనుగోలు కేంద్రం వద్దకు రైతులు వస్తే నిబంధనలకు అనుగుణంగా పత్తి తేమ శాతం లేదని నిరాకరించడంతో నిరాశ నిస్పృహలతో ఆ దళారులకే పత్తి విక్రయించారు. రైతులకు మేలు చేస్తామని తెలుపుతున్న ప్రభుత్వాలు ప్రైవేటు జిన్నింగు మిల్లులలో సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే ప్రైవేటు వ్యక్తుల ప్రయోజనాన్ని ఆశించి చేస్తున్నారు అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సిపిఐ ఎంఎల్ పార్టీ ఆధ్వర్యంలో.. రైతుల సమస్యలపై తాసిల్దార్ కి వినతి



కల్లూరు నవంబర్ 04 (ప్రజా జ్యోతి): సిపిఐ ఎంఎల్ పార్టీ ఆధ్వ ర్యం లో రైతుల సమస్యలపై తాసిల్దార్ కి సోమవారం వినతి పత్రం అంద జేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ కల్లూరు మండల కార్యదర్శి కె పుల్లారావు,డివిజన్ నాయకులు జై మాల్యాద్రి,ఎన్ మంగన్న మాట్లాడుతూ మండలంలో వరి కోతల మొదలై 15 రోజులు అయింది.ధాన్యం కల్లాల్లో రాశులు పోసి ఉన్నాయని. మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికీ కొనడం ఆలస్యం అవుతున్నందున బయట వ్యాపారులకు అతి తక్కువ ధరలకు రైతులు పంటలు అమ్మవలసి వస్తుంది.దానివల్ల రైతులు నష్టపోతున్నారు.అకాల వర్షాల వల్ల మండలంలో అనేక గ్రామాలలో ధాన్యం తడిశాయని తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు లక్షల లోపు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చారు.కానీ కొంత మందికే రుణమాఫీ అయింది,మిగతా వారికి వెంటనే రెండు లక్షల లోపు ఉన్న రైతు అప్పులను రద్దు చేయాలని, రైతు భరోసా రైతు ఖాతాల్లో వెంటనే వేయాలని,బ్యాంకు నుంచి కొత్త రుణాలు ఇవ్వాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లయన్ నాయకులు కె అశోక్ ఏడుకొండలు డి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్ లాంటి విష సంస్కృతికి విద్యార్థులు దూరంగా ఉండాలి.




నేలకొండపల్లి నవంబర్ 4 ప్రజా జ్యోతి : ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నేలకొండపల్లి మండల కేంద్రంలోనీ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ర్యాగింగ్ పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్ కి పాల్పడడం చట్టరీత్యా నేరంగా పరిగణించడమే కాకుండా శిక్షలు కూడా ఉన్నాయని తెలిపారు . అటువంటి విష సంస్కృతికి విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు. సీనియర్ ,జూనియర్ల మధ్య అన్నతమ్ముళ్ళ బంధం ఉండాలి అంతేకాని ఆకతాయిలుగా మారి ర్యాగింగ్ పేరుతో తోటి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడరాదని అన్నారు. అలాగే స్థానిక బీసీ కాలనీలో బడికి పోనీ పిల్లలకు కౌన్సెలింగ్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు నాగమణి ,సరిత ,రుక్మిణి ,విద్యార్థులు పాల్గొన్నారు.

# పసుమర్తిని సన్మానించిన ఎమ్మెల్యే దంపతులు





కల్లూరు నవంబర్ 04(ప్రజా జ్యోతి): ఇటీవల ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా పసుమర్తి చందర్రావు ఎన్నికైన సందర్భంగా సోమవారం సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు ఎమ్మెల్యే రాగమయి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ లు కలసి పసుమర్తిని ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఇంకా ఎన్నో మంచి పదవులు పొందాలని ప్రజాసేవలో ముందుండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ

-మొదటిపేజీ తరువాయి

10 సంవత్సరాలలో ఆనాటి ప్రభుత్వం పేదవాడికి ఇళ్ల అంశం ఎన్నికల సమయంలో మాత్రమే ఊహాజనిత చిత్రాలు మీడియాలో చూపిస్తూ కాలం గడిపిందని, మార్పు కావాలని అది ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యమని ప్రజలు ప్రజా ప్రభుత్వం ఎన్నుకొని 11 నెలలు కావస్తుందని అన్నారు.

గతంలో కాంగ్రెస్ పరిపాలించిన సమయంలో ఉమ్మడి రాష్ట్రంలోని తెలంగాణ పది జిల్లాల పరిధిలో 19 లక్షల 56 వేల ఇళ్లను వైఎస్ఆర్ చేతుల మీదుగా పేదలకు కట్టి ఇవ్వడం జరిగిందని, అదే విధంగా నేడు పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రతి గ్రామంలో బహు పేదవారికి

గ్రామసభల ద్వారా పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తామని అన్నారు.

ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరిట మంజూరు చేస్తామని, 400 చదరపు అడుగులతో ఇల్లు నిర్మిస్తామని అన్నారు. ప్రభుత్వ సహాయాన్ని నాలుగు దశలలో పునాది వేసినప్పుడు లక్ష రూపాయలు , లెంటల్ లెవెల్ లో లక్షా 25 వేల రూపాయలు, స్లాబ్ దగ్గర ఒక లక్షా 75 వేలు, గృహప్రవేశం సమయానికి మరో లక్ష రూపాయలు లబ్ధిదారులకు నేరుగా అందించడం జరుగుతుందని అన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు గ్రీన్ ఛానల్ ద్వారా నిధుల విడుదల ఉంటుందని, నవంబర్ నెలాఖరు నాటికి అర్హుల జాబితా తయారు చేయడం జరుగుతుందని, రాబోయే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇళ్లకు తగ్గకుండా నిర్మించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.

సాంకేతికతను వినియోగిస్తూ ప్రత్యేక యాప్ ద్వారా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పర్యవేక్షిస్తామని అన్నారు. నవంబర్ 20 తరువాత గ్రామసభల ద్వారా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభిస్తుందని, అదే విధంగా గతంలో ప్రారంభించి పూర్తి కాని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి కరెంటు, త్రాగునీరు, వంటి మౌళిక వసతులు కల్పించి లబ్ధిదారులకు కేటాయిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహా రావు, మునిసిపల్ కార్పొరేషన్ ఇఇ కృష్ణలాల్, డిఇ మాధవి దేవి, ఏఇ కుమారస్వామి, శానిటరీ సూపర్వైజర్ సాంబయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు లేకపోయినా ఇందిరమ్మ ఇండ్లు





-మొదటిపేజీ తరువాయి

పొంగులేటి సోమవారం సమావేశమైయ్యారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న తాజా పరిస్థితులపై సంబంధిత అధికారులు, నాయకులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సమీక్ష అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఏ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆ గ్రామంలోనే నివాసం ఉండాలని అప్పుడే స్థానిక స్థితిగతులపై పట్టుకలిగి ఉంటారని పేర్కొన్నారు. గతంలోనూ ఈ విషయాన్ని చెప్పినట్లు గుర్తు చేశారు. వీలైనంత త్వరగా వారు పనిచేస్తున్న గ్రామంలోనే నివాసం ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. గ్రామ కార్యదర్శులపై ఎంపీడీవోల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. పనుల్లో నిర్లక్ష్యం వహించే కార్యదర్శులపై నిర్ధాక్షణంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



ఆయా గ్రామపంచాయతీ పరిధిలో వికలాంగుల, వృద్ధాప్య, వితంతు మొదలగు పెన్షన్ కు అర్హులైన వారిని గుర్తించాలని, అనర్హులకు ఒకరికి కూడా పెన్షన్ ఇవ్వొద్దని అన్నారు. అర్హులకు ఎంతమందికి ఇవ్వడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని.... పొరపాటున ఒక అనర్హుడికి ఇచ్చినా ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఆ అనర్హుడిని ఉదాహరిస్తూ అర్హత లేని వారు ఇంకెందరో పెన్షన్ తమకూ ఇవ్వాలని ఇబ్బందులకు గురిచేస్తారన్నారు. కావున వాటి మీద దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. రాబోవు ఏడాదిలోపు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీల సమస్య తీరుతుందని అత్యవసరమైనవి తన దృష్టికి తెస్తే తక్షణమే నిర్మాణం చేపట్టేలా చూస్తానని పేర్కొన్నారు.

# రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

-మొదటిపేజీ తరువాయి

నదుల్లో ఇండ్ల నిర్మాణాలు, కాల్వల ఆక్రమణ, చెరువు అలుగుల ఆక్రమనలతో ప్రజలకు కష్టాలు వచ్చాయని, మున్నేరు వరదల కు కారణం ఇదేనని అన్నారు. చేసే పని పది కాలాల పాటు అందరికి ఉపయోగపడేలా ఉండాలని మంత్రి అన్నారు. ఖాళీ ప్లాట్ల పరిశుభ్రత వుండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. పరిశుభ్రత ఉంటే రోగాల బారిన పడరని, ఆరోగ్యంగా ఉంటే పిల్లలు బాగా చదివి అభివృద్ధి చెందుతారని, పరిశుభ్రత పాటించడం ప్రజలు బాధ్యతగా తీసుకోవాలని మంత్రి అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జ్ నగరపాలక సంస్థ కమీషనర్ డా. పి. శ్రీజ, 18వ డివిజన్ కార్పొరేటర్ మందడపు లక్ష్మి మనోహర్, కార్పొరేటర్లు కమర్తపు మురళీ, మేడారపు వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.